

పొలిట్రిక్స్

## తాండూర్‌లో పాగా కోసం కాంగ్రెస్ రెడీ

'హస్తం' కంచుకోటగా నియోజకవర్గం
బలమైన నేత కోసం పీసీసీ కసరత్తు
పోటీలో నలుగురు సీనియర్ లీడర్లు
పార్టీకి విధేయులు కావాలంటున్న హైకమాండ్
రేసులో ముందున్న పట్లోళ్ల రఘువీర్ రెడ్డి
గులాబీ పార్టీ నేతలకు ధీటైన నాయకుడిగా గుర్తింపు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**



వికారాబాద్ జిల్లాలో రాజకీయ చైతన్యం ఉన్న నియోజక వర్గం తాండూరు. రాజకీయంగా ఎంతో మంది ఉద్దండులను రాష్ట్ర రాజకీయాలకు అందించిన ఘనత ఈ నియోజక వర్గ ప్రజలది. అయినా తరాలు మారిన తమ తల రాతలు మారడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. చివరిగా ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శాసన సభకు ఎంపికైన పైలట్ రోహిత్ రెడ్డి అనంతర కాలంలో గులాబీ పార్టీలోకి జంప్ అయ్యాడు. ప్రస్తుతం ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా మరోసారి బరిలో దిగనున్నాడు. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నా బలమైన నాయకుడు లేకుండా పోయాడన్న నైరాశ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉన్నది. తాండూర్ కాంగ్రెస్ పార్టీనీ ముందుకు నడిపించే నాయకుడు లేక శ్రేణులు పక్కచూపులు చూస్తున్నారు. పార్టీ నాయకులకు భరోసా కల్పించే యువ నాయకుడి కోసం ఎదురుచూస్తున్నారు.

**అమ్ముడు పోనీ నాయకుడు కావాలి**

మరోవైపు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. అందర్నీ ఏకతాటిపై నడిపించే నాయకుడు కోసం కాంగ్రెస్ పెద్దలు వెతుకులాడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ నుండి మంత్రి మహేందర్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి లను తట్టుకునే నిలబడే బలమైన యువ నాయకుడి కోసం పార్టీ శ్రేణులు అధిష్టానం వద్ద పట్టు బడుతున్నాయి.

**గ్రామీణ ప్రాంతాల్లో బలంగా కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం సంస్థాగతంగా గ్రామీణ ప్రాంతాల్లో పటిష్టంగా ఉంది. తమ భుజస్కందాలపై మోసి విజయాన్ని అందిస్తే.. అమ్ముడు పోయే నాయకులు వద్దని, పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పదవులు లేకుండా పార్టీ కోసం నిరంతరం కష్టపడే నమ్మకమైన యువ నాయకుడిని వచ్చే ఎన్నికల్లో తాండూరు అభ్యర్థిగా ప్రకటించాలని ద్వితీయ శ్రేణి నాయకులు హైకమాండ్‌ను కోరుతున్నారు.

**రఘువీర్ రెడ్డి సరైన అభ్యర్థి**

ప్రస్తుతం పీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి సరైన సరైన అభ్యర్థి అని నియోజకవర్గంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజా మాజీ శాసన సభ్యులను డీకొట్టే బలం ఉన్న వ్యక్తి కావడం, యువతతో మంచి సంబంధాలు ఉండటం, భారీ బంధుగణం ఉండడంతో పాటు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉండడం కూడా ఆయనకు కలిసి వస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. కీలక మైన ముఖ్య నాయకులు సైతం ఇప్పటికే రఘువీర్ రెడ్డి అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం. అందుకు అనుగుణంగానే తాండూర్ నియోజక వర్గ అభ్యర్థిత్వం కోసం రమేష్ మహారాజు, కిచ్చన్న గారి లక్ష్మ రెడ్డి, పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి, కల్వ సుజాత, దారాసింగ్ గాంధీ భవన్ లో దరఖాస్తు దాఖలు చేశారు.

### కాంగ్రెస్ సీటు కోసం పోటీలో ఉన్న అభ్యర్థుల బలాబలాలు

**రమేష్ మహారాజ్**



అనుకూలత : కుటుంబ రాజకీయ నేపథ్యం,
తండ్రి బాబాయ్ ల వారసత్వం
బీసీ నేత కావడం, స్థానిక నాయకుడు
ప్రతికూలత :వయస్సు రీత్యా ఆరోగ్యం
సహరించక పోవడం

**కిచ్చన గారి లక్ష్మారెడ్డి**



అనుకూలత: ఆర్థికంగా బలంగా ఉండడం
గతంలో ఎమ్మెల్యే గా పని చేసిన అనుభవం
ప్రతికూలత :ఎన్నికల తర్వాత క్యాడర్ కు
అందుబాటులో ఉండక పోవడం
స్థానికేతరుడు కావడం

**కాల్వ సుజాత**



అనుకూలత : మంచి వక్త కావడం, అధికార
పార్టీ పై తరుచూ విరుచుకు పడడం
అధికార ప్రతినిధిగా ఉండడం
ప్రతికూలత : స్థానికంగా ఉండక పోవడం
క్యాడర్ ని పట్టించుకోక పోవడం

**పట్లోళ్ల రఘువీర్ రెడ్డి**



అనుకూలత: పీసీసీ అధ్యక్షుడు
రేవంత్ రెడ్డి అనుచరుడిగా
గుర్తింపు ఉండటం కార్యకర్తలకు
ఎల్లవేళలా అందుబాటులో
ఉండడం
బలమైన సామజిక వర్గం, అనుచర
వర్గం ఉండడం
బలహీన వర్గాల్లో, మైనార్టీలలో
మంచి పట్టు ఉండడం
ప్రతికూలత :స్థానికేతరుడు
కావడం

---

తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం షురూ అయింది. బీఆర్ఎస్ నేత రైతుబంధు సమితి చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సంచనల వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలిచిన ఎమ్మెల్యను టార్గెట్ గా ఆయన మాటలు తాజాగా చర్చనీయాంశంగా మారాయి. పల్లాకు జనగామ టికెట్ దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుండడంతో రాజేశ్వర్ రెడ్డి ఆ మాటల తూటాలు పేల్చారు. దీనితో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీలో కొనసాగుతారా? లేదా అన్నది బీఆర్ఎస్ లో చర్చసాగుతోంది.

## బీఆర్ఎస్ లో 'పల్లా' ఓవరాక్షన్



కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుక్కలని కామెంట్
బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలు సీరియస్
పల్లాకు ఎందుకింత పైత్యం అంటూ ఫైర్
సీఎం కేసీఆర్ కు ఫిర్యాదు చేసేందుకు రెడీ
గులాబీ బాస్ స్పందనపై అంతటా ఉత్కంఠ

**పార్టీకి ఫైనాన్సర్ అనే ..**

**పార్టీకి కావల్సిన ఆర్థిక వనరులు సమకూర్చడం లో పల్లా మొదటి పది స్థానాల్లో ఉన్నారు. మరో వైపు పార్టీకి ఎప్పడు అండగా నిలుస్తు వస్తున్నాడు. ప్రత్యేకంగా విద్యాబోధనలు ఆయనకు కావల్సినవి ప్రభుత్వం సమకూర్చుతుంటే, పార్టీకీ ప్రభుత్వానికి కావల్సిన ఆర్థిక వనరులు అందిస్తున్నారు. అందులో భాగంగానే గతంలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. ఆతర్వాత రైతు బంధు సమితి చైర్మెన్ గా పదవి ఇచ్చారు. తాజాగా జనగామ నియోజికవర్గం నుండి అభ్యర్థిగా పోటీ చేసేందుకు కేసీఆర్ అవకాశం ఇస్తారని చర్చ సాగుతోంది.**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

**పార్టీలో ముసలం..**

బీఆర్ఎస్ లో రాజకీయ ముసలం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన నేతలు కుక్కలని పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్లు పెనుదుమారానికి తెరలేపాయి. ప్రచారం చేస్తున్న సమయంలో పల్ల ఈ వ్యాఖ్యలు చేయడం తో కాంగ్రెస్ పార్టీని వీడిన వారు భగ్గుమంటున్నారు? కర్రుకాల్చి వాత పెట్టినంత పనైందని పార్టీలో చర్చ సాగుతోంది. పల్లా ఈ వ్యాఖ్యలు చేసేందుకు కారణాలు ఏంటో స్పష్టత ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు చేర్చుకోవాల్సి వచ్చిందో వివరించారు. గత నాలుగేళ్లలో ఏనాడు నోరు విప్పని పల్ల తాజాగా ఎన్నికల సమయంలో ఎందుకు వారిగురించి చెప్పాల్సి వచ్చింది? వారి ప్రస్థావన ఎందుకు తీసుకువచ్చారు అన్నది స్పష్టంగా తెలుస్తుంది. కాగా 12 మంది ఎమ్మెల్యేలు పార్టీలో కొనసాగుతారా లేద తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారా? అన్నది ఇంకా తేలలేదు.

**కేసీఆర్ వ్యూహం బట్టబయలు**

జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదరిగి రెడ్డి కానీ గత కొద్ది రోజులగా ఆయకు సమస్యలు తప్పడం లేదు. ప్రత్యేకంగా సొంత కూతురే ఆయనకు వ్యతరేకంగా దూకుడు పెంచింది. దేవాలయ భూమిని కబ్జా చేసి తన పేరిట రిజిస్ట్రేన్ చేశారని స్వయంగా తెలిపింది.ఆతర్వాత ముత్తిరెడ్డికి చిక్కులు తప్పలేదు. ముత్తిరెడ్డి కి కేసీఆర్ టిక్కెట్ కెటాయిస్తే స్వయంగా తన కూతురు పోటీలో నిలుస్తాని స్పష్టం చేసింది. దీనితో కేసీఆర్ పల్లా వైపు మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. ఇంకా టికెట్ కన్ఫామ్ చేయకపోయినా.. పక్కా ఆయనకే టికెట్ అని తెలుస్తోంది. దీంతో పల్లా తానేం తక్కువ కాదని మాటలతో చెప్పారు. ఏకంగా కాంగ్రెస్ పార్టీని వీడిన బీఆర్ఎస్ లో చేరిన ఎమ్మెల్యేలనే టార్గెట్ చేసి నోరు పారేసుకున్నారు. 12 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ఉంటే కుక్కల వలె మొరుగుతారు వారికి పార్టీలోకి లాగితే పిల్లులు గా ఉండిపోతారని పల్లా స్పష్టం చేశారు. దీనితో బీఆర్ఎస్ లో కాంగ్రెస్ నేతలను ఎందుకు చేర్చుకున్నారో కేసీఆర్ వ్యూహం ఏంటీ పల్లా ప్రజల ముందు కక్కేశారు.

**ఫిర్యాదు చేస్తారా..?**

పల్లా వ్యాఖ్యలపై బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీరియస్‌గా ఉన్నారట. రేపో మాపో వారంతా సీఎంను కలిసి పల్లాపై ఫిర్యాదు చేయడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. అసలే అసంతృప్త ఎమ్మెల్యేల తిరుగుబాటుతో తిక్కలో ఉన్న కేసీఆర్ పల్లాపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ఏంటో అని బీఆర్ఎస్ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. జనగామ అసెంబ్లీ టికెట్ విషయంలో ముత్తిరెడ్డి యాదగిరి.. పల్లా మధ్య పెద్ద యుద్ధమే జరుగుతోంది. దీంతో కేసీఆర్ కూడా ఈ నియోజకవర్గానికి అభ్యర్థిని ప్రకటించకుండా పెండింగ్ పెట్టాల్సిన పరిస్థితి. అయితే.. పల్లా బాగా ఓవరాక్షన్ చేస్తున్నారని ఇప్పటికే పలువురు కేసీఆర్‌కు ఫిర్యాదు కూడా చేశారట. ఇప్పుడేమో ఏకంగా పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై ఏ మాత్రం గౌరవం లేకుండా కుక్కలు అని.. దొడ్లో కట్టేశారని కామెంట్స్ చేయడం సిగ్గుచేటు. ఈ పరిస్థితుల్లో పల్లాపై గులాబీ బాస్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి.

---

## పది స్థానాల్లో మార్పు తప్పదా?

- బీఆర్ఎస్ లిస్ట్‌పై పునరాలోచనలో కేసీఆర్
- 'మైనంపల్లి'వ్యాఖ్యలపై సీరియస్
- పలువురిపై గులాబీ బాస్‌క్ కంప్లైంట్లు
- గెలుపు కష్టమనుకుంటే మార్చే ఛాన్స్



| | | |
|---|---|---|
| 1.బెల్లంపల్లి | – | దుర్గం చిన్నయ్య |
| 2.కోదాడ | – | మల్లయ్య యాదవ్ బొల్లం |
| 3.మంథని | – | పుట్టమధు |
| 4.కొత్తగూడెం | – | వనమా వెంకటేశ్వర రావు |
| 5.ఇల్లందు | – | హరిప్రియా నాయక్ |
| 6.వరంగల్ ఈస్ట్ | – | నన్నపనేని నరేందర్ |
| 7.మల్కాజిగిరి | – | మైనంపల్లి హన్మంతరావు |
| 8.కల్వకుర్తి | – | జైపాల్ యాదవ్ |
| 9.పెద్దపెల్లి | – | దాసరి మనోహర్ రెడ్డి |
| 10.రామగుండం | – | కోరుకంటి చందర్ |

**పది నియోజక వర్గాలకు సంబంధించి సీట్ల కెటాయింపు పై కేసీఆర్ పునరాలోచన లో ఉన్నారు. గెలుపు గుర్రాలను రంగంలోకి దింపామని చెప్పిన ఆయన పది స్థానాల్లో వారినే పోటీలో నిలుపుతారా లేక మార్పులు చేస్తారా? అన్నది పార్టీ పెద్దలు, సీఎం కేసీఆర్ తీసుకునే నిర్ణయం పై ఉంది. అధికారం లోకి రావాలంటే కచ్చితంగా మార్పులు చేయాల్సిందేని రాజకీయ విశ్లేషకులు చెప్పతున్నారు. మార్పు పై కేసీఆర్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారా యదావిధిగా కొనసాగిస్తారా వేచిచూడాల్సి ఉంది.**



**హైదరాబాద్, స్టేట్ బ్యూరో :**

ఎన్నికల కోసం అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్ పునరాలోచనలో పడ్డారు. అధికారం లోకి రావాలంటే కనీసం పది మంది అభ్యర్థులను మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీలో చర్చసాగుతోంది. స్థానిక నేతల వ్యవహర తీరుతో పాటు ఆర్థిక లావాదేవీలు, హత్యలకు ఆయా నేతల ప్రమేయంతోనే ఈ మార్పులు తప్పవని తెలుస్తోంది.

**సర్వే రిపోర్ట్స్, ఆరోపణలతోనే..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 115 మంది అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. కాగా వాటిలో 10 నియోజిక వర్గాల్లో మార్పులు చేసేందుకు అవకాశం ఉందని పార్టీ నేతలు చెప్తుతున్నారు. బెల్లంపల్లిలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిట్టింగ్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తోపాటు మరో 9 స్థానాల్లో మార్పులు తప్పవని పార్టీ అధిష్టానం ఆలోచనలో పడింది. కాగా ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేల పై ఓటర్ల కు ప్రతికూల పరిస్థితులు రావడం తోపాటు వారి హత్యారోపణలు, అధిక వడ్డీలు వసూల్ చేస్తున్నట్లు పార్టీ దృష్టికి రావడం తో మార్పులు తప్పవని చెప్తుతున్నారు. సర్వేల ఫలితాలు కూడా వారికి అనుకూలంగా రాకపోవడంతో గులాబీ బాస్ నిర్ణయం మార్చుకునే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పది మంది అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

**'మైనంపల్లి'పై వేటు ?**

**మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడు రోహిత్ కు టిక్కెట్ ఇవ్వాలని అల్టిమేటం చేయడం తో పాటు మంత్రి హరీష్ రావు పై తీవ్ర వ్యాక్యలు చేసి సంచలనం గా మారారు. తనకు బీఫాం ఇస్తారా లేదా అన్నది పెద్ద ప్రశ్న.కాగా రబ్బరు చెప్పలతో రాజకీయాల్లోకి వచ్చిన హరీష్ రావు లక్షకోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ఆయన సూటిగా ప్రశ్నించారు.దీనితో ఆయన పై వేటు వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.**

**పుట్ట మధు ఆడియో ఎఫెక్ట్**

మంథని అభ్యర్థిగా పుట్టమధును అధిష్టానం ప్రకటించింది.కానీ నియోజికవర్గం లో మధు అంటే ఓటర్లు వనికి పోతున్నారు. గతంలో న్యాయవాదుల హత్య కేసులు పుట్ట మధు కీలక పాత్ర పోషించాడని స్థానికులు గుసగుసలు వినిపిస్తున్నాయి. తాజాగా మరో మరో ఆడియో వెలుగులోకి వచ్చింది. ఐదు కోట్ల రూపాయల సుఫారికి ఒప్పుకుని అందులో కొన్ని చెల్లించినట్లు పూర్తిగా చెల్లించాలంటే స్థానిక బీజేపీ నేత ను కూడా రోడ్డు ప్రమాదం లో హత్య చేయాలని మధు డిమాండ్ చేశారని ఆ వ్యక్తి చెప్పారు. దీనితో మరోసారి పుట్ట మధు దంపతులు వార్తల్లో నిలిచారు. ఇప్పటికే పేదవర్గానికి చెందిన అమ్మాయిని ప్రేమించారని ఆ అమ్మాయిని హత్య చేసిన సంఘటన ఇంకా కల్లముందే కనిపిస్తుంది., తాజాగా మరోసారి బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వడం తో స్థానిక ఓటర్లు తిరగబడే అవకాశం ఉందని సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆలోచనలో పడ్డారు..

**'వనమా'పై పునరాలోచన..**

కొత్తగూడెం లో వనమా వెంకటేశ్వరరావు కు వ్యతిరేక పవనాలు వినిపిస్తున్నాయి. తాజాగా వనమా పై కోర్టు ఎమ్మెల్యే పదవి నుండి తప్పించి జలగం ను ఎమ్మెల్యేగా ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా తండ్రి పదవిని అడ్డం పెట్టుకుని కుమారులు దందాలు చేయడం వనమా కు తీరని లోటుని మిగిల్చిందని తెలుస్తుంది. కాగా జగలం ప్రస్తుత ఎమ్మెల్యే గా కొనసాగుతున్నారు. అయనకు సీటు ఇవ్వకుండా వనమా కు సీటు కేటాయించడంతో ఇరువురి మధ్య విబేధాలు చర్చాంశంగా మారాయి. కానీ కుటుంబ సభ్యులు చేపట్టిన ఫైనాన్స్ దందా వనమాకు పెనుసంకటంగా మారిందని చెప్పవచ్చు. దీనితో ఆయనకు సీటు కెటాయించడం పై మరోసారిది ఆలోచన చేసేందుకు సీఎ కేసీఆర్ యోచిస్తున్నారు.

**హరిప్రియా నాయక్ భర్త రాజకీయాలు**

ఇల్లందు లో హరిప్రయానాయక్ పేరుతో భర్త రాజకీయాలు చేస్తున్నారు. దీనితో హరిప్రియా నాయక్ గెలిచే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఆమె తర్వాత బీఆర్ఎస్ లో చేరింది. హరిప్రియా నాయక్ భర్త అజమాయిషీ చేయడంతో ఇబ్బందులు తప్పవని తెలుస్తుంది. ఈ కారణంగా మరో వ్యక్తిని రంగం లోకి దింపేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కాగా హరిప్రియా నాయక్ పోటీలో నిలిస్తే కచ్చితంగా ప్రత్యర్థులకు కలిసివచ్చే అవకాశమని పార్టీ అధిష్టానం కు కొందరు సమాచారం అందించారు. దీనితో ఇక్కడి అభ్యర్థిని మార్చేందుకు అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి..